క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో ఈనెల 25న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. ఎస్ఆర్‌టీ కాలనీ, టీఆర్‌టీ కాలనీ, అబ్బనికుంట, యాకూబ్‌పుర, ఈఎస్ఐ హాస్పిటల్, జాన్‌పీరీలు, గొర్రెకుంట, నర్సంపేట రోడ్డు ప్రాంతం, తూర్పు కోట, పడమర కోట, మధ్య కోట, ఆదర్శనగర్, చింతల్, పుప్పాలగుట్ట, హనుమాన్ టెంపుల్, డీకేనగర్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ ప్రాంతం, తాళ్ల పద్మావతి కళాశాలచ గణపతి ఇంజినీరింగ్ కళాశాల, గొల్లవాడ, శివాలయం, వెంకటేశ్వర కాలనీ, తెలంగాణ కాలనీ, నాయుడు పెట్రోల్ పంపు, నవయుగ కాలనీ, పోచమ్మమైదాన్ సర్కిల్, టీచర్స్ కాలనీ, కల్యాణి నగర్, గణేష్ నగర్, ఏకశిల కాలనీ, ఫిల్టర్ బెడ్, వాసవి కాలనీ, బ్యాంక్ కాలనీ, వేణురావు కాలనీ, బొల్లికుంట ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు రాజ్యాంగ సద్భావన బైక్ ర్యాలీ

హన్మకొండ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగం విశిష్టతను చాటుతూ ఈ నెల 25న ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు మాల మహానాడు వరంగల్ మహానగర అధ్యక్షుడు అంకేశ్వరపు రామచందర్ తెలిపారు. గురువారం ఉదయం హనుమకొండ ములుగు రోడ్డు కూడలిలోని జ్యోతిబాపూలే విగ్రహం నుంచి హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వరకు కుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ సద్భావన ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ హరికోట్ల రవి ముఖ్య అతిథులుగా పాల్గొనే ర్యాలీలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, అంబేడ్కర్ వాదులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని రామచందర్ పిలుపునిచ్చారు.


28న బహుభాషా కవి సమ్మేళనం

న్యూశాయంపేట: వరంగల్ ఇదారే అదాబ్ ఇస్లామీ ఆధ్వర్యంలో ఈనెల 28న బహుభాషా కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు ఇక్బాల్ దర్ద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ పోచమ్మమైదానం, ఇస్లామిక్ సెంటర్‌లో కవి సమ్మేళనంతో పాటు ప్రముఖ తెలుగు కవి మహ్మద్ సిరాజుద్దీన్‌కు విశ్వకవి బిరుదు ప్రదానం చేసిన సందర్భంగా ఆయనకు సన్మాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అతిథులుగా ప్రముఖ కవులు, రచయితలు తాజ్ ముజ్తర్, రషీద్, లక్ష్మీనారాయణ, రవికుమార్, డాక్టర్ రహీమ్ రషీద్ పాల్గొననున్నట్లు వెల్లడించారు.

ఉత్సాహంగా క్రీడాపోటీలు


కేయూ క్యాంపస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, సామ జగన్మోహన్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో కాకతీయ హెరిటేజ్ –2024 క్రీడాపోటీలు రెండోరోజు బుధవారం హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఉత్సాహంగా కొనసాగాయి. హనుమకొండ, వరంగల్ జిల్లాలకు చెందిన విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాచర్ల రాంబాబు, కరుణాకర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని అన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ ప్రాంత సంఘటన కార్యదర్శి తోట లవకుమార్, విభాగ్ సంఘటన కార్యదర్శి కుంట హర్షవర్ధన్, విభాగ్ కన్వీనర్ నిఖిల్, హనుమకొండ జిల్లా కన్వీనర్ ఆరెపెల్లి సుజిత్, వరంగల్ జిల్లా కన్వీనర్ దేవేందర్, గేమ్స్ కన్వీనర్ మరోజు యశ్వంత, జోనల్ ఇన్‌చార్జ్ శ్రవణ్‌కుమార్, బాధ్యులు గాంధీ, హరిచరణ్, మనోజ్ పాల్గొన్నారు.

అనిల్‌కుమార్‌కు నివాళి



హన్మకొండ: బైబిల్ హౌజ్ వ్యవస్థాపకుడు, అక్షయ బైబిల్ హౌస్ మేనేజింగ్ డైరెక్టర్ మూరతోటి అనిల్‌కుమార్‌కు పలువురు నివాళులర్పించారు. హనుమకొండ సుబేదారిలోని అసుంత భవన్‌లో అనిల్ కుమార్ జ్ఞాపకార్థ కూడిక (సంస్మరణ సభ) బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అనిల్ చిత్రపటానికి బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్‌భాస్కర్, కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్, క్రిస్టియన్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్ సునీల్, బిషప్ కల్యాణపు డేనియల్, ఆర్.సుప్రియ సర్వేష్, రాములు ఇమ్మానుయేల్, పాల్ కోమల్, యేసురత్నం, జెరుసాలె మట్టి, ఎం.కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వేం నరేందర్ రెడ్డికి సన్మానం



హన్మకొండ: రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్, తదితరులు సన్మానించారు. హైదరాబాద్‌లో ఆయనను బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

మామునూరు: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని టీఎస్ఎస్పీ కమాండెంట్ శివకుమార్, టీఎస్ఎస్పీ కృష్ణవేణి హైస్కూల్ ఎండీ పట్నాల శ్రీనివాస్ సూచించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మామునూరు టీఎస్ఎస్పీ నాలుగో బెటాలియన్‌లోని క్రీడామైదానంలో టీఎస్ఎస్పీ కృష్ణవేణి హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో క్రీడాపోటీలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని అన్నారు. అంతకుముందు క్రీడాకారులైన విద్యార్థులను వారు పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, శిరీష, కల్యాణ్‌రామ్, రాజేంద్రప్రసాద్, ఏఓ వీ.సురేందర్, ఇనుగాల జోగిరెడ్డి, ఏసీలు శ్రీనివాస్, రాంబాబు, సోమని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మామునూరు: మాట్లాడుతున్న శ్రీనివాస్



షటిల్ ఆడుతున్న మహిళా ఉద్యోగులు

గ్రేటర్ అధికార, ఉద్యోగుల క్రీడలు

వరంగల్ అర్బన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ అధికారులు, ఉద్యోగులకు క్రీడలను నిర్వహిస్తున్నట్లు డీఎఫ్ఓ, క్రీడల ఇన్‌చార్జ్ శంకర్‌లింగం తెలిపారు. బల్దియా ఇండోర్ స్టేడియంలో బుధవారం ప్రారంభమైన క్రీడల్లో మహిళా ఉద్యోగులతోపాటు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకొని క్రికెట్, చెస్, క్యారమ్స్, బ్యాడ్మింటన్, షటిల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ కృష్ణారావు, ఈఈ రాజయ్య, జేఏఓ సరిత, ఏఈలు సరిత, మేనక, ప్రవల్లిక పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

కరీమాబాద్: సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో ఈనెల 26న వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి ఎంజీఎం సెంటర్ వరకు నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని గవిచర్ల జంక్షన్‌లో అఖిల భారత రైతు కూలీ సంఘం, భారత కార్మిక సంఘాల సమాఖ్యల ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక, ఉద్యోగ వర్గానికి ఉపయోగపడే 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా చేసి పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్న కార్మికుల శ్రమను దోచుకోవడానికే పెట్టుబడిదారీ వర్గాలకు అనుకూలంగా కేంద్రం మార్చినట్లు ఆరోపించారు. ఉపా లాంటి నల్ల చట్టాలను ప్రయోగించి అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజేందర్, అక్బర్, కృష్ణ, హరిబాబు, కరుణాకర్, సాంబయ్య, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న రైతు సంఘాల నాయకులు

టై, బెల్టుల పంపిణీ



కాజీపేట అర్బన్: 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేట పోచంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ తహసీల్దార్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టై, బెల్టులను కార్పొరేటర్ మామిండ్ల రాజు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి చేయూతనందించడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు వీరన్న, వెంకటాద్రి, సుభాష్, నర్సింహరెడ్డి, నరేందర్, అశోక్‌కుమార్, కిషోర్, కుమారస్వామి, ఉప్పలయ్య, రాధ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సౌండ్‌సిస్టమ్ బహూకరణ



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం జయగిరిలోని ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టమ్‌ను బహూకరించారు. అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బొల్లం శ్రీధర్ తన తండ్రి సత్యనారాయణ జ్ఞాపకార్థం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగించాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

హన్మకొండ: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్.అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. హనుమకొండ న్యూశాయంపేట సుర్జీత్‌నగర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కాలనీలో నిర్మించిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమ కరపత్రాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, సాధికారత వంటి అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14వ తేదీన అంబేడ్కర్ జయంతి సందర్భంగా సుర్జీత్‌నగర్‌లో స్థాపించిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు కాలనీ అభివృద్ధి కమిటీ ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సుర్జీత్‌నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కారు ఉపేందర్, కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, కార్పొరేటర్ సంకు నర్సింగ్, నాయకులు పాల్గొన్నారు.

గ్రేటర్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఐఎన్‌టీయూసీ కమిటీ ఎన్నిక



వరంగల్ అర్బన్: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగ కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) నూతన కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ వివరాలను ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొమ్ము జ్ఞానోధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్లా రమేష్ వెల్లడించారు. గౌరవ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పుల్లా రమేష్, అధ్యక్షుడిగా పాశం రవియాదవ్, ప్రధాన కార్యదర్శిగా డీ.రమేష్, కోశాధికారిగా గుడికందుల ప్రవీణ్ ఎన్నికయ్యారు. వర్కింగ్ అధ్యక్షులుగా కొత్తపల్లి సాంబయ్య, చీకటి సంపత్, మైదం ఆరోగ్యం, అమ్మ విజయ్, గుర్రపు రమేష్, ధర్మారావు, కార్యదర్శులుగా బైరబోయిన గట్టయ్య యాదవ్, కొటం సుధాకర్, కోటేశ్వర్, ఉపాధ్యక్షులుగా దయాకర్, వీరయ్య, కోటి కిరణ్, ప్రతాప్, మల్లేశం, ప్రచార కార్యదర్శులుగా శ్రీను, ప్రభాకర్, గణేష్, సురేష్, సుధాకర్, ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు వివరించారు.

చట్టాలపై అవగాహన అవసరం

కేయూ క్యాంపస్ / వరంగల్ క్రైం: క్రిమినల్, న్యాయ చట్టాలు, పోలీస్ మాన్యువల్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ సూచించారు. హనుమకొండలోని యూనివర్సిటీ లా కళాశాలలో క్రిమినల్ న్యాయ చట్టాలు, పోలీస్ మాన్యువల్‌పై బుధవారం అవగాహన కల్పించారు. కోర్సు పూర్తయ్యాక భవిష్యత్తులో ప్రాసిక్యూషన్, డిఫెన్స్ న్యాయవాదులుగా ఎలా వ్యవహరించాలనే అంశాలపై పలు సూచనలు చేశారు. పోలీసులు సాక్ష్యాలు ఎలా సేకరిస్తారనే విధానాల గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏసీపీ బోనాల కిషన్

ప్రభుత్వ పాఠశాలల్లో వైద్యశిబిరాలు

విద్యారణ్యపురి: ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా నగరంలోని లష్కర్ బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డీఎంహెచ్‌ఎం సాంబశివరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్, రాష్ట్రీయ బాలల స్వస్త కార్యక్రమాల్లో భాగంగా ఆర్‌బీఎస్‌కే, పీహెచ్‌సీ వైద్యాధికారులతో కలిసి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, రెసిడెన్షియల్ పాఠశాలలోని 8నుంచి 12వ తరగతి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో రక్తహీనత నిర్మూలనకు ఐరన్ ట్యాబ్లెట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అలాగే, రక్తహీనతను గుర్తించడానికి హెచ్‌బీ డిజిటల్ మీటర్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఐఓ డాక్టర్ వాణిశ్రీ, వైద్యాధికారి తేజస్విని, పాఠశాల హెచ్‌ఎం ఉమ, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు కుమారస్వామి, దివ్య, సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శంభునిపేటలోని కళాశాలలో..

ఖిలా వరంగల్: రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమంలో భాగంగా వరంగల్ శంభునిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంపూర హాజరై విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండేళ్ల పాటు కొనసాగించాలి

కేయూ క్యాంపస్: తమను మరో రెండేళ్ల పాటు కొనసాగించాలని కాకతీయ యూనివర్సిటీలోని దినసరి వేతనం, లంప్సమ్, క్యాజువల్ ఉద్యోగులు కోరారు. ఈమేరకు తెలంగాణ ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంను హైదరాబాద్‌లో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న తమను ఇటీవల కాంట్రాక్టు ఉద్యోగులుగా మారుస్తూ సంవత్సరం పాటే అనుమతి ఇచ్చారని తెలిపారు. ఆ తరువాత ఔట్‌సోర్సింగ్ విధానంలో కొనసాగించాలని ఆయా ఉత్తర్వుల్లో ఉందని పేర్కొన్నారు. కాకతీయ యూనివర్సిటీ దినసరి వేతన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నాగుల శివప్రసాద్, జనరల్ సెక్రటరీ దాయకర్. దూరవిద్యా కేంద్రం దినసరి వేతన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ శాగంటి శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ డాక్టర్ సుదయ్య, టీకేటీయూ అధ్యక్షుడు రాయకంటి సురేష్, జనరల్ సెక్రటరీ సంగాల రాజమౌళి ఉన్నారు.

'ఆల్ ఇండియా క్రాస్‌కంట్రీ'కి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, గేమ్స్ కమిటీ సభ్యులు

విద్యారణ్యపురి: కాకతీయ యూనివర్సిటీలో క్రాస్‌కంట్రీ పోటీల్లో హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని చాంపియన్ షిప్ సాధించారు. యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రావణ్‌కుమార్, రాజు, రవితేజ, కార్తీక్, సాయివర్మ, దినేష్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సోమన్న బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కేడీసీ గేమ్స్ కమిటీ సభ్యులు డాక్టర్ సంజీవయ్య, సత్యనారాయణ, సోమనర్సయ్య, విజయపాల్‌రెడ్డి, వినోద్‌రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మడికొండ: పర్యావరణాన్ని కాపాడుకోవడం తామందరి బాధ్యత అని రికార్డ్ సర్వీసెస్ సొసైటీ సెంట్రల్ కోఆర్డినేటర్ కుసుమ కవిత గుర్తుచేశారు. మడికొండలోని మాస్టర్‌జీ పాఠశాలలో ఐటీసీ సంస్థ భాగస్వామ్యంతో రికార్డ్ సర్వీసెస్ సొసైటీ నిర్వహిస్తున్న ఇంటర్ క్లాస్ రీసైక్లింగ్ చాంపియన్‌షిప్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం, స్కూల్ ప్రిన్సిపాల్ షీలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ దిలీప్, సొసైటీ ముఖ్య సలహాదారులు సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్, పాఠశాల ఏఓ పందిళ్ల రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సొసైటీ సభ్యులు, తదితరులు

బల్దియా వర్కర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ అర్బన్: వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) –2024 క్యాలెండర్‌ను బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా బుధవారం ఆవిష్కరించారు. ఐఎన్‌టీయూ నాయకులు సింగారపు బాబు, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జన్ను ప్రకాష్, నాయకులు నాగెల్ల కుమారస్వామి, జలగం కుమార్, కొమ్ము దాసు, జన్ను ప్రతాప్, రుద్ర సంజయ్ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ డైరీ ఆవిష్కరణ

విద్యారణ్యపురి: పీఆర్‌టీయూ టీఎస్ డైరీని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతిరెడ్డి, జనరల్ సెక్రటరీ ఫలిత శ్రీహరి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ అబ్దుల్‌గఫార్, రాష్ట్ర బాధ్యులు తిరునగరి శ్రీనివాస్, ఎడ్ల ఉపేందర్‌రెడ్డి, దండ కోమల్‌రెడ్డి, దేవిరెడ్డి మాలకొండారెడ్డి, అబ్బు బుచ్చిరెడ్డి, గుర్రపు రాజు, వెంకట్రావు, చంద్రమోహన్ పాల్గొన్నారు.

విద్యావంతులుగా తయారు చేయాలి

న్యూశాయంపేట: బాలికలను విద్యావంతులుగా తయారు చేసి, వారి సమస్యల పరిష్కారానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని వరంగల్ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిలర్ ఆర్.సురేష్ సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ శంభునిపేట దూపకుంట రోడ్డులోని వరంగల్ (జీ2) బాలికల మైనారిటీ గురుకులంలో న్యాయవిజ్ఞాన సదస్సును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికే బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలను అరికట్టి, వారిని ఉన్నతంగా చదివించాలని చెప్పారు. బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు, అసమానతలపై లఘు చిత్రాలను ప్రదర్శించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సూపరింటెండెంట్ ప్రేమ్‌సాగర్, గురుకులం ప్రిన్సిపాల్ నీలిమాదేవి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న సురేష్

ప్లాస్టిక్ వినియోగంతో అనేక అనర్థాలు



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎన్‌సీసీ అధికారులు

వరంగల్: విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతుందని 10(టీ) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ అజయ్‌నంద కందూరి హెచ్చరించారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే దుష్పరిణామాలపై దేశాయిపేటలోని సీకేఎం ప్రభుత్వ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్.. మానవుల నిత్య జీవితంలో భాగమైపోయిందని అన్నారు. ప్లాస్టిక్ వస్తువుల కన్నా ప్లాస్టిక్ సంచుల వాడకం ప్రమాదమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల తయారీలో వివిధ రకాల రసాయన రంగులు, ప్లాస్టిసైజర్లు కలుపుతున్నారని వివరించారు. రసాయన రంగుల్లో ఆరోగ్యానికి హాని చేసే క్యాడ్మియం, సీసం వంటివి ఉన్నాయని చెప్పారు. అవి భూమిలో కలవవని, భూసారాన్ని నాశనం చేస్తాయని తెలిపారు. ఫిబ్రవరిలో జరగనున్న మేడారం సమ్మక్క, సారక్క జాతరలో ప్లాస్టిక్ వినియోగం తక్కువ చేయడమే లక్ష్యంగా కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

క్రీడాకారులకు ఎమ్మెల్యే అభినందనలు

వరంగల్ స్పోర్ట్స్: గత నెలలో 26నుంచి 29వ తేదీ వరకు ఢిల్లీలో జరిగిన జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ రెజ్లింగ్ పోటీల్లో పతకాలు సాధించిన హనుమకొండ డీఎస్ఏ క్రీడాకారులు రాహుల్, గణేష్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి బుధవారం అభినందించారు. 55 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో రాహుల్.. కాంస్య పతకం సాధించగా, 65 కిల్లో గ్రీకోరోమన్ విభాగంలో గణేష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈనెల 26 నుంచి 31వ వరకు తమిళనాడులో జరగనున్న ఖేలో ఇండియా యూత్‌గేమ్స్‌కు ఎంపికైనట్లు డీవైఎస్ఓ అశోక్ తెలిపారు. ఖేలో ఇండియా టీం కోచ్‌గా ఎంపికైన డీవైఎస్ఓ అశోక్‌ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. హనుమకొండలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో క్రీడా సంఘాల బాధ్యులు, కోచ్‌లు పాల్గొన్నారు.



క్రీడాకారుడిని అభినందిస్తున్న ఎమ్మెల్యే నాయిని

సంక్షిప్తంగా

రామస్వామికి జీవిత సాఫల్య పురస్కారం



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ బయో టెక్నాలజీ విభాగం అడ్జెంక్ట్ ప్రొఫెసర్ ఎన్.రామస్వామి.. జీవిత సాఫల్య పురస్కారం అందుకున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని మొరదాబాద్‌లోని బాగాడ్‌పూర్ క్రిషి భవన్‌లో గతేడాది డిసెంబర్ 24, 25, 26 తేదీల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించిన ఫస్ట్ ఇంటర్నేషనల్ అగ్రికల్చరల్ కాన్ఫరెన్స్ ఆన్ నేచురల్ ఆర్గానిక్ ఫార్మింగ్ ఇన్ కాంటెక్స్ట్ టూ భారతీయ అగ్రికల్చర్ అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో రామస్వామి పాల్గొన్నారు.

సుమన్‌కు రక్తవీర్ పురస్కార్



దేశాయిపేట: ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు, 17 సార్లు రక్తదానం చేయడంతో పాటు రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న రక్తదాత, మోటివేటర్ గజ్జెల సుమన్.. రక్తవీర్ పురస్కార్ –2024 అవార్డు అందుకున్నారు.

జువాలజీ ప్రొఫెసర్‌కు సన్మానం

కేయూ క్యాంపస్: వరంగల్ నిట్‌లో బుధవారం నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) కోఆర్డినేటర్, జువాలజీ విభాగం ప్రొఫెసర్ ఈసం నారాయణను సన్మానించారు.

నేషనల్ మెడికల్ జనరల్ సెక్రటరీకి..

ఖిలా వరంగల్: ఇటీవల ఎన్నికైన నేషనల్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ డాక్టర్ మైదం రాజును తెలంగాణ బార్ కౌన్సిల్ ప్రతినిధులు బైరపాక జయకర్, అమృతరావు, మైదం జయపాల్, ఎల్లేసునాయక్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

కోటను సందర్శించిన రైల్వే జీఎం

ఖిలా వరంగల్: కాకతీయుల రాజధాని ఖిలా వరంగల్ కోటను దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కాకతీయుల నాలుగు కీర్తితోరణాల నడుమ నల్ల రాతిలో నాటి శిల్పులు చెక్కిన అద్భుత శిల్పకళా సంపదను ఆయన తిలకించారు.

కోటలో పర్యటించిన విదేశీయుడు

ఖిలా వరంగల్: కాకతీయుల కళా రాజ్యాన్ని జర్మనీ దేశస్తుడు సందర్శించారు. కాకతీయ కీర్తితోరణాలు, శిల్పకళా ఖండాలను తిలకించారు. రాతి, మట్టికోట, ఏకశిల గుట్ట, ఖుష్‌మహల్‌ను సందర్శించి కాకతీయ కట్టడాలు, శిల్ప సంపద గురించి తెలుసుకున్నారు.

తిరుపతికి డాక్టరేట్

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం పరిశోధకుడు పుప్పాల తిరుపతికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. నోవల్ క్లౌడ్ సర్వీస్ మోడల్ ఫర్ లాట్ సపోర్టెడ్ బిగ్ అగ్రికల్చర్ డేటా అనాలిసిస్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి తిరుపతికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం లేకపోవడం బాధాకరం

కాజీపేట / కాజీపేట రూరల్: కాజీపేట పట్టణంలో రైల్వే పాలీ క్లినిక్ నూతన భవన ప్రారంభోత్సవంలో స్థానిక ఎమ్మెల్యేకు రైల్వే అధికారులు ప్రొటోకాల్ సమాచారాన్ని ఇవ్వకపోవడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎండీ.అంకూస్ విమర్శించారు. రైల్వే జీఎంకు పలు సమస్యలపై కాజీపేట చౌరస్తాలో వినతిపత్రం అందజేశారు.

సీఏ కోర్సుకు డిమాండ్

హసన్‌పర్తి: ప్రస్తుత మార్కెట్‌లో చార్టెర్డ్ అకౌంటెంట్ కోర్సుకు మంచి డిమాండ్ ఉందని ఐసీఏఐ వరంగల్ బ్రాంచీ చైర్మన్ రాయబారపు హరికృష్ణ అన్నారు. హసన్‌పర్తి మండలం ఎల్లాపురంలోని ఎస్సార్ పాఠశాలలో సూపర్ మెగా కెరీర్ కౌన్సెలింగ్‌ను బుధవారం నిర్వహించారు.

కబ్జాదారులపై చర్య తీసుకోవాలి

ఖిలా వరంగల్: బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి కేటాయించిన స్థలం కబ్జాకు పాల్పడిన వ్యక్తిపై చర్య తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఎండీ.ఫనీ సూచించారు. ఈమేరకు వరంగల్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ సురేష్‌గౌడ్‌ను బుధవారం కలిసి ఫిర్యాదు చేశారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

కాజీపేట: ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ బుధవారం పరామర్శించారు. సయ్యద్ అఫ్జల్, మంద కుమారస్వామి, జన్ను రాజన్‌బాబు కుటుంబ సభ్యులను కలిసి మనోధైర్యం కల్పించారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

హన్మకొండ: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పేద విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు సాఫ్టెక్ కంప్యూటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ దండె మధుమిత తెలిపారు. రూ.5 వేల ఫీజు విలువ కలిగిన కంప్యూటర్ శిక్షణను ఉచితంగా అందించనున్నట్లు ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివరాలకు హనుమకొండ కిషన్‌పుర, సుబేదారిలోని సాఫ్టెక్ కంప్యూటర్స్‌లోగాని, 92468 99300, 92468 99319 నంబర్లలో గాని సంప్రదించాలని సూచించారు.